# తెలుగునాట ప్రసిద్ధ
# గణపతి ఆలయాలు

(శ్రీ మహాగణపతి ఆరాధన, తత్వం, స్తోత్రాలతో సహా)



బిక్కవోలు
గణపతి



కాణిపాకం వరసిద్ధి వినాయకుడు



శ్రీశైల
సాక్షి గణపతి



చోడవరం
వినాయకుడు



రాయదుర్గం
దశభుజ గణపతి



కాజీపేట
శ్వేతార్కమూల గణపతి



అయినవిల్లి
సిద్ధి వినాయకుడు

గ్లోబల్‌న్యూస్ ప్రచురణ

# విషయసూచిక

| | | పేజీ |
|---|---|---|
| ముందుమాట | | |
| 1. | గణపతి ప్రాచీన దేవుడు | 1 |
| 2. | గణపతి ఆకృతి | 5 |
| 3. | కాణిపాక వరసిద్ధి వినాయక క్షేత్రం | 9 |
| 4. | బిక్కవోలు గణపతి ఆలయం | 15 |
| 5. | కొలనుపాక గణపతి | 17 |
| 6. | అయినవిల్లి సిద్ధివినాయక ఆలయం | 21 |
| 7. | చోడవరం స్వయంభూ వినాయక ఆలయం | 23 |
| 8. | శ్రీశైల సాక్షి గణపతి ఆలయం | 25 |
| 9. | రాయదుర్గం దశభుజ శ్రీ మహాగణపతి ఆలయం | 27 |
| 10. | యానాం సిద్ధి గణపతి (పిళ్ళైయార్) ఆలయం | 29 |
| 11. | రుద్రారం సంకష్టహార సిద్ధి విద్యాగణపతి ఆలయం | 33 |
| 12. | రేజింతల్ సిద్ధి వినాయక ఆలయం | 35 |
| 13. | సికింద్రాబాద్ గణపతి ఆలయం | 37 |
| 14. | విశాఖ సంపత్ వినాయగర్ ఆలయం | 39 |
| 15. | కాజీపేట శ్వేతార్కమూల గణపతి ఆలయం | 41 |
| 16. | అసంపూర్ణ భారీ గణేశ శిలా నిర్మాణం (అవంచ, మహబూబ్‌నగర్ జిల్లా) | 43 |
| 17. | అష్ట వినాయక అవతారాలు | 45 |
| 18. | శ్రీ గణేశ అష్టనామాలు | 47 |

| | | |
|---|---|---|
| 19. | శ్రీ గణేశ షోడశ రూపాలు - నామాలు | 48 |
| 20. | సంకష్టహర చతుర్థి | 50 |
| 21. | వరద వినాయక చతుర్థి | 52 |
| 22. | వినాయకచవితి | 55 |
| 23. | వినాయక వ్రతకల్పం | 58 |
| 24. | ఏకవింశతి పత్రిపూజా విశేషాలు | 82 |
| 25. | దూర్వాయుగ్మ మహిమ | 87 |
| 26. | శ్రీ మహాగణపతి నైవేద్యాలు | 91 |
| 27. | శ్రీ గణేశ వ్రతాలు | 99 |


## గణేశ స్తోత్రములు


| | | |
|---|---|---|
| 28. | శ్రీ గణపతి ప్రార్థనలు | 101 |
| 29. | శ్రీ గణేశ ప్రార్థన | 103 |
| 30. | శ్రీ గణేశ ప్రభాత ప్రార్థనాష్టకమ్ | 104 |
| 31. | శ్రీ గణేశ ప్రాతఃస్మరణమ్ | 105 |
| 32. | శ్రీ విఘ్నేశ్వర నమస్కార స్తోత్రమ్ | 106 |
| 33. | శ్రీ తులసీదాస కృత శ్రీ గణేశస్తుతి | 106 |
| 34. | శ్రీ ముద్గల పురాణోక్త గణేశ న్యాసం | 107 |
| 35. | శ్రీ గణేశ స్తుతి | 108 |
| 36. | శ్రీ గణేశ సూక్తమ్ | 109 |
| 37. | ఋణ విమోచక గణేశ స్తోత్రం | 110 |
| 38. | శ్రీ శ్వేతార్కమూల గణేశ ధ్యానమ్ | 111 |
| 39. | శ్రీ గణనాయకాష్టకమ్ | 112 |
| 40. | శ్రీ గణపత్యథర్వ శీర్షమ్ | 113 |

| | | |
|---|---|---|
| 41. | శ్రీ గణేశ పురాణే శ్రీ గణేశాష్టకమ్ | 116 |
| 42. | శ్రీ గణేశ కవచం | 118 |
| 43. | శ్రీ వేదవ్యాస కృత శ్రీ గణేశాష్టకమ్ | 121 |
| 44. | శ్రీ గణేశ షోడశనామస్తోత్రమ్ | 123 |
| 45. | శ్రీ గణేశ స్తోత్రమ్ | 124 |
| 46. | శ్రీ గణేశ నామాష్టక స్తోత్రమ్ | 126 |
| 47. | శ్రీ ముద్గల పురాణాంతర్గత శ్రీ సిద్ధివినాయక స్తోత్రమ్ | 127 |
| 48. | శ్రీ మచ్ఛంకరాచార్య కృత శ్రీ గణేశ పంచరత్న స్తోత్రమ్ | 129 |
| 49. | షోడశ గణేశ ధ్యానమ్ | 130 |
| 50. | శ్రీ గణేశ మంగళాష్టకమ్ | 131 |
| 51. | శ్రీ మచ్ఛంకరాచార్యకృత శ్రీ గణేశ భుజంగస్తవమ్ | 132 |
| 52. | శ్రీ గణేశ పురాణాంతర్గత శ్రీ మయూరేశ్వర స్తోత్రమ్ | 133 |
| 53. | శ్రీ సంకటనాశన గణేశ స్తోత్రమ్ | 135 |
| 54. | శ్రీ గణేశ ద్వాదశ నామస్తోత్రమ్ | 136 |
| 55. | రుద్రయామలాంతర్గత శ్రీ గణేశ స్తవరాజస్తోత్రమ్ | 137 |
| 56. | భల్లాలకృత శ్రీ గణేశ్ స్తోత్రమ్ | 139 |
| 57. | శ్రీ గణాధిపస్తోత్రమ్ | 141 |
| 58. | ఏకదంత శరణాగతి స్తోత్రమ్ | 142 |
| 59. | శ్రీ గణపతి గకార అష్టోత్తర శతనామస్తోత్రమ్ | 144 |
| 60. | శ్రీ సంతాన గణపతి స్తోత్రమ్ | 145 |
| 61. | సర్వ విఘ్న వినాశన స్తోత్రమ్ | 146 |
| 62. | శ్రీ గణేశ మహిమ్నస్తోత్రమ్ | 147 |
| 63. | గణేశ ఏకవింశతి నామస్తోత్రమ్ | 149 |

64. షోడశ గణేశ ధ్యానములు 150
65. గణపతి స్తోత్రమ్ 153
66. విఘ్నములు తొలగుటకు 154
67. సంతాన ప్రాప్తికి 154
68. మేధస్సు వృద్ధి పొందుటకు 155
69. క్షమా ప్రార్థన 155
70. శ్రీనాథ విరచిత వినాయక దండకము 156
71. శ్రీ విఘ్నేశ్వరుని దండకము 157
72. శ్రీ విఘ్నేశ్వర షోడశ నామావళి 158
73. శ్రీ వినాయక ఏక వింశతి నామావళి 159
74. శ్రీ గణేశ నామావళి 159
75. గకార గణేశ అష్టోత్తర శతనామావళి 160
76. భవిష్యోత్తరపురాణోక్త శ్రీ గణేశాష్టోత్తర శతనామస్తోత్రమ్ 161
77. శ్రీ గణేశ సహస్రనామస్తోత్రమ్ 163
78 శ్రీ గణపతి సహస్రనామావళి 179
ప్రాచీన గణపతిమూర్తుల ఛాయా చిత్రములు 206

# ముందుమాట

హిందూ సంప్రదాయ పరంపరలో శ్రీ మహాగణపతి యొక్క ఆరాధన అత్యంత ప్రాచీనమైనదిగా పేర్కొనవచ్చు. మన భారతదేశమంతటా గణనాథుడుగా, వినాయకుడుగా, గణపతిగా, విఘ్నేశ్వరునిగా, గజాననుడుగా, ఏకదంతుడుగా, వక్రతుండుడుగా ఇంకా అనేకమైన నామాలతో వ్యాప్తిలో ఉన్నాడు. అన్ని శివాలయాలలో వినాయకునికి ఉప ఆలయాలు ఉంటాయి. పురాణ, చారిత్రకంగా గణపతికి ప్రత్యేకమైన ఆలయాలు నిర్మితమైనాయి. మన తెలుగునాట అనేక వినాయక ఆలయాలు ఉన్నాయి. పూర్వపు రాజులు దేవాలయాలను, మన హిందూ సంప్రదాయాలను ఏ విధంగా కాపాడారో మనం ఒక అవగాహనకు రావచ్చు. ఈ పుస్తకంలో తెలుగునాట ప్రసిద్ది పొందిన గణపతి ఆలయాలను పొందుపరచాను. వినాయకుని అవతారాలు, రూపాలు, పూజా పద్ధతులు, వ్రతాలను, ముఖ్య తిథులలో జరుపుకునే వినాయక అర్చనలతో పాటు పురాణాలలో పేర్కొనబడిన గణేశ స్తోత్రాలు, ప్రార్థనలను పుస్తకరూపంలో ఆవిష్కరిస్తున్నాను.

ఈ పుస్తకం ద్వారా గణపతి తత్వాన్ని, గణపతి ఆలయాల గొప్పదనాన్ని ఇంకా గణేశ స్తోత్రాల పఠనం ద్వారా మీ కోరికలు సిద్ధించాలని ఆశిస్తూ నా ఈ ప్రయత్నాన్ని అభినందిస్తారని ఆశిస్తున్నాను.

**– కప్పగంతు వెంకట రమణమూర్తి**



# 1. గణపతి ప్రాచీన దేవుడు

హిందూ సంప్రదాయ పరంపరలో అతి ప్రాచీనకాలం నుంచి తొలి దేవుడుగా గణపతి పూజలు అందుకుంటున్నాడు. వేదకాలం నుంచి గణపతి ప్రస్తావన ఉంది. **గణానాం త్వాగణపతిం హ వామహే. కవిం కవీనాముపమశ్రవ స్తమమ్ జ్యేష్ఠరాజం బ్రహ్మాణాం బ్రహ్మాణస్పత అనః శృణ్వన్నూతిభిః సీదసాదనమ్** – ఓ బ్రహ్మాణస్పతీ! ప్రవృద్ధమైన కర్మలకు ప్రభువైనవాడవు. దేవగణాలకు చెందినవాడవు, స్వగణములకు నాయకుడవు, క్రాంతధర్ములైన కవులలో శ్రేష్ఠుడవు, అపరిమితమైన ఆహార్యం కలవాడవు, ప్రముఖుల మధ్య ప్రకాశించువాడవు, మంత్రాదిదేవతవు అయిన నిన్ను ఈ కర్మ నిమిత్తం ఆహ్వానిస్తున్నాను. మా సుతులను వినుచూ నీ రక్షణలో యజ్ఞ గృహానికి వచ్చి కూర్చొనుము అని పై శ్లోకమునకు అర్థం. ఋగ్వేదకాలంలో పేర్కొనబడిన గణపతి భావన అనంతరకాలంలో అంటే స్మృతులు, పురాణ, ఇతిహాసాలు వచ్చే నాటికి పరివర్తన చెందుతూ నేడు మనకు తెలిసిన గణపతి రూపంగా మారిందని ఒక అవగాహనకు రావచ్చు.

తైత్రవీయ సంహిత, వాజసనేయ సంహితలో గణపతి అభినందన చెప్పబడింది. **"నమోగణేభ్యో గణపతి భ్యశ్చవోనమః"** అంటే – దేవతలను అనుసరించు భూత విశేషములైన గణములకు, వాటి యజమాని అయిన గణపతికి నమస్కారం అని అర్థం. యాజ్ఞవల్క్యస్మృతిలో కూడా గణపతి, వినాయకుల ప్రస్తావన ఉంది.

వేదాలు, స్మృతులలో గణపతికి కల్పించిన స్థానం గణపతికి అగ్రపూజ చేయాలనే సూచన మనకు కనపడుతుంది. గణపతి పేరు తరువాత ప్రసిద్ధమైన పేరు వినాయకుడు. నాయకుడు అంటే ముందుకు నడిపించేవాడని అర్థం. విలక్షణమైన

విధంగా ముందుకు నడిపించేవాడుగా మనం చెప్పవచ్చు. మన జీవిత గమనాన్ని తీర్చిదిద్దేవాడు వినాయకుడు. వినాయకుడు సులభ ప్రసన్నుడు కూడా! దైనందిన జీవితంలో మనకు కలిగే విఘ్నాల అవసరాన్ని, అనవసరాన్ని గుర్తించి పురోగతిని ఇస్తాడు. విఘ్ననియామకత్వంలో విఘ్నేశ్వరుడు. సర్వకార్యారంభాలకు ముందుగా విఘ్ననివారణకై ప్రతివారూ పూజించే ప్రథమారాధ్యుడైన దైవం గణపతి.

మనుష్యుల చేత మాత్రమేకాక దేవతలు కూడా విధిగా పూజింపవలసిన దేవుడు గణపతి. వేదమంత్రాలతో ప్రార్థింపబడిన వేదకాలపు దేవుడు గణపతి. పురాణకాలం నాటికి శివపార్వతుల తనయుడుగా, గజవదన రూపుడుగా, వినాయకుడుగా అర్చించే సంప్రదాయం నేటికి కొనసాగుతుండటం వల్ల నిశ్చయంగా ఈ దేవుడు అతి ప్రాచీన దేవుడు.

**గణపతి సర్వదేవతా స్వరూపుడు. "త్వంబ్రహ్మా, త్వం విష్ణుః త్వం రుద్రః త్వమింద్రత్వమగ్నిః త్వం వాయుః త్వం సూర్యః త్వం చంద్రమాః, త్వబ్రహ్మ, భూర్భువస్సువరోమ్"** అని గణపతి కీర్తించబడ్డాడు. గణపతి అష్టోత్తర శతనామావళిలోని సమస్త దేవతామూర్తయే నమః అను నామం పైన తెలిపిన శ్లోకానికి అన్వయించుకోవచ్చు.

గణపతిని ఉపాసన ద్వారా, మంత్ర, యంత్రముల ద్వారా అర్చించవచ్చు. గణపతి ఉపాసనను పూర్తిగా వివరించే ఏకైక పురాణం గణేశ పురాణం వేదవ్యాసుడు అష్టాదశ పురాణాలు రచించిన తరువాత అష్టాదశ ఉప పురాణాలను రచించాడు. ఈ ఉప పురాణాలలో గణేశ పురాణం ఒకటి. ఇందులో గణపతి యొక్క అవతారాలు, వేరు వేరు యుగాలలో, వివిధ రాక్షసులను సంహరించటానికి ఎత్తిన గణేశుని అవతారగాథలు ఎంతగానో వర్ణింపబడ్డాయి. ఈ పురాణంలో ఏకాక్షర గణపతిమంత్రం, షడక్షర గణపతి మంత్రం, గణపతి నవాక్షరీమంత్రం, గణపతి మూలమంత్రం, గణపత్యుపనిషత్తు మహిమ గల అనేక గణేశ స్తోత్రములు బహు విస్తారంగా ఉన్నాయి.

మంత్రశాస్త్రం మన హిందూమతంలో అనంతమైనది. మహామంత్రాలలో అనేక బీజాక్షరాలు, యంత్రములు మంత్ర దేవతామూర్తులు కలిగిఉన్నారు. ఈ మంత్రోపాసన విద్యకు గణపతి బీజాక్షరముగా మనం చెప్పవచ్చు. సర్వ విఘ్నహరము, సర్వ విద్యాప్రదము అయిన 'గ' కారము ప్రాణబీజము వంటిది.

త్రిభుజము గణేశ మంత్రరూపం. మూడు అంచులు కలిగిన ఈ త్రికోణం శరీరములోని త్రిశక్తులకు మూలం. బ్రహ్మశక్తి, విష్ణుశక్తి, రుద్రశక్తికి ఈ మూలాధారస్థిత త్రిభుజరూపమే గణపతి యొక్క ఆధారపీఠం.

గణేశుని చైత్రమాసంలో వాసుదేవ రూపంతో, వైశాఖంలో సంకర్షణ రూపంలో, జ్యేష్ఠంలో ప్రద్యుమ్న రూపంతోను, ఆషాడంలో 'అనిరుద్ధ' రూపంలో, శ్రావణంలో 'బహల'అనే నామంతోను భాద్రపదంలో 'సిద్ధివినాయకునిగా' ఆశ్వీజంలో 'కపగీథ' పేరిట పురుష సూక్త విధానంలో, కార్తీకంలో క్రక్రరచతుర్థీ వ్రతం పేరిట, మార్గశిరంలో చతుర్వర్ష వ్రతం పేరిట, పుష్యమాసంలో విఘ్నవినాయక వ్రతం పేరిట, మాఘమాసంలో మహాప్రశస్తి సంకష్టహర గజపతి వ్రతం పేరిట వినాయకుని ఆరాధన చేస్తే మంచిది.

❖ ❖ ❖


ఏకదంతుడు
శూర్పకర్ణుడు
గజముఖుడు
వక్రతుండుడు
లంబోదరుడు
మూషిక వాహనుడు
మోదక ప్రియుడు

# 2. గణపతి ఆకృతి

గణనాయకుడైన వినాయకుని రూపం రక్తవర్ణంలో, ధగద్దగాయమానశోభలు కలిగిన కిరీటాన్ని ధరించిన ఏనుగు ముఖంతో, ఏకదంతంతో, చతుర్భుజాలు కలిగి ఉంటుంది. ఈ నాలుగు చేతులలో – రెండింటిలో పాశము, అంకుశము ధరించి మరి రెండు చేతులలో అభయ, వరద ముద్రలను కలిగి ఉంటాడు. యజ్ఞోపవీతం ధరించి, పామును మొలత్రాడుగా చుట్టుకుని పద్మంలో ఆశీనుడై ఉంటాడు. పాదాల చెంత గణపతి వాహనం ఎలుక కూర్చుని ఉంటుంది.

గణపతి ముఖం పూర్తిగా ఏనుగు తల. దీనికి సంబంధించి బహుళప్రచారంలో ఒక కథ ఉంది. శూత మహాముని శౌనకాది మహామునులకు విఘ్నేశ్వరోత్పత్తి గురించి చెపుతున్న సందర్భంలోనిది. కైలాసంలో పార్వతీదేవి శివుని రాకను దేవాదుల వల్ల విని సంతోషంగా అభ్యంగన స్నానం చేయునపుడు నలుగుపిండిని ఒక బాలునిగా చేసి ప్రాణం పోసి సింహద్వారమునందు కాపుగా ఉంచింది. అంత శివుడు వచ్చి లోపలికి పోవబోగా సింహద్వారం వద్ద ఉన్న ఆ బాలకుడు అడ్డగించగా కోపంతో తన త్రిశూలంతో ఆ బాలుని కంఠం త్రుంచి లోపలికి వెళ్ళాడు. శివపార్వతుల మధ్య సంభాషణలలో ద్వారం వద్ద కాపుగా ఉంచిన బాలకుడి ప్రసంగం వచ్చినపుడు. శివుడు తాను చేసిన పనికి చింతించి తాను తీసుకు వచ్చిన గజాసురుడి శిరస్సును ఆ బాలునికి అతికించి ప్రాణం పోసి గజాననుడు అని పేరు పెట్టారు. గజముఖుడు

కాబట్టి గజాననుడు అయ్యాడు. ఏనుగు ముఖం ఆకారంలో విశాలంగా ఉంటుంది. వివేకవంతులు ఎవరెన్ని విధాలుగా ఆటంక పరచిన గాంభీర్యంతో తట్టుకొని ముందుకు సాగుతారు. తలపెట్టిన కార్యాన్ని నిర్విఘ్నంగా చేసుకుపోతారనేదే దీని భావన.

మధాసుర అను రాక్షసుడిని గణపతి తన కుడి దంతాన్ని విరిచి సంహరించాడు. అందుకే ఏక దంతుడయ్యాడు. జీవభావంగా వ్యక్తమయ్యే చైతన్య తత్వం గల మూర్తిగా ఏకదంతుని అభివర్ణిస్తారు. ఇంకా పూర్ణదంతం అజరామరమైన సత్యానికి ప్రతీకగా, విరిగి ఉన్న దంతం మిథ్యా జగత్తుగా చెప్పొచ్చు.

వినాయకుని చతుర్భుజాలు ధర్మ, అర్థ, కామ, మోక్ష, సంకేతాలుగా చెప్పవచ్చు. గణపతి మొలతాడుగా ధరించిన సర్పము విశ్వకుండలినిగా, ఆ సర్పం యొక్క పడగ జాగృత కుండలినీగా భావించవచ్చు.

గణపతియొక్క వాహనం మూషికం. దాని నామం అనింద్యుడు. ఎలుక రజోగుణానికి ప్రతీక. ఈ రజోగుణము గణపతి ఆధీనంలో ఉంటుంది.

వినాయకుని రూపాలు అష్టావతారాలుగా కూడా ముద్గల పురాణం, గణేశ పురాణంలో ఉన్నాయి. ఈ అవతారుల పేర్లను గాథలను గమనిస్తే మనకు అనేక తత్వాలు భోధపడతాయి. వినాయకుని అష్టనామాలు షోడశరూపాలు కూడా మనకు వినాయకుని ఆకృతిని విశదీకరిస్తాయి.

దశభుజుడుగా విఘ్నగణపతి, హేరంభ గణపతి, లక్ష్మీగణపతి, మహాగణపతి, వల్లభగణపతి రూపాలలో ఉంటాడు. వీరగణపతి రూపంలో పదహారు చేతులు కలిగి ఉంటాడు. ఆరు చేతులతో త్రిముఖగణపతిగా ఉంటాడు. వివిధ రూపాలలో వివిధ ఆయుధాలను గణపతి ధరించాడు. షోడశ గణపతి రూపాలలో ఎగువ తెలిపిన రూపాలు కూడా ఉన్నాయి. ప్రముఖంగా గణపతి వివిధరూపాలలో

తన హస్తములయందు ఆయుధాలు మాత్రమే కాక ఇతరములను కూడా ధరించి ఉన్నాడు. అవి (1) చిన్నదంతం (2) వడ్లకంకి, (3) అమృతకలశం, (4) ఉత్పలం, (5) చెఱకు విల్లు, (6) పాశం, (7) త్రిశూలం , (8) శంఖం, (9) చక్రం (10) గద, (11) ఖడ్గం (12) అంకుశం (13) ధనుస్సు (14) దర్భలు (15) మామిడిపండు, (16) దానిమ్మపండు (17) కుడుము (18) ఓషధి (19) కలువపువ్వు (20) నిధి, (21) జపమాల (22) వీణ (23) అర్ధచంద్ర బాణము (24) భేతాళము (25) పరాశువు (26) సర్పము. ఈ విధంగా గణపతి వివిధ రూపాలలో అనేక ఆయుధాలను ధరించాడు.

❖ ❖ ❖

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Telugunata+Prasidha+Ganapati+Alayalu**

* * *